నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 12 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# అకాల వర్షంతో అన్నదాతకు భారీగా నష్టం


వానకు తడిచిన సుమారు 10 వేల పుట్ల ధాన్యం
కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

లోపల పేజీలో



# దేశం గర్వించదగ్గ మహనేత

# మహాత్మా జ్యోతిబా పూలే



- బీసీల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- నామినేటెడ్ పదవుల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత
- అందరికి విద్య అందించడమే లక్ష్యంగా విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు
- త్వరలో మెగా డీఎస్సీ.. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ యువతకు ఉచిత శిక్షణ
- రూ.5.27 కోట్లతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు
- రాష్ట్ర మంత్రి ఆనం

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు బీసీ నాయకులు, అధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లాలో 500మంది బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాల కింద రూ.11.4 కోట్ల సబ్సిడీ రుణాల మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు పూలే అని, ఆయన గొప్ప గొప్ప ఆలోచనలతో దేశంలో అట్టడుగున ఉన్న ప్రజలకు మేలు చేకూరేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ మార్గదర్శి చూపిన బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తూ పేద వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నట్లు చెప్పారు. విద్యతోనే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని, ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వాలు -మిగతా 2లో


## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని..

బెజవాడ మేఘనాథ్ సింగ్ ప్రత్యేక పూజలు


2లో

## వేణుగోపాలునికి వెండి హనుమంత సేవ

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :



నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లకు చప్పర ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామివారు వెండి హనుమంతునిపై దర్శనమిచ్చారు. దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ పదవికి వన్నె తెస్తా..


6లో

ఎమ్మెల్యే సోమిరెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను

రైతునైన తనకు ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నా : సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి



## ప్రత్యామ్నాయమా.. గ్రామాన్ని తరలించడమా.. ఏదో తేల్చండి

బీపీసీఎల్ ప్రాజెక్టుపై కృష్ణపట్నం జనాగ్రహం

- ప్రజాభిప్రాయ సేకరణ
- గ్రామసభలో అధికారులను నిలదీసిన వైనం
- గ్రామం మధ్యలో పైపులైన్ నిర్మాణం జరగనివ్వం
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్న గ్రామస్తులు

ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ నుంచి కృష్ణపట్నం వరకు నిర్మిస్తున్న పైప్‌లైన్ (పెట్రోలియం అండ్ ఖనిజాల పైప్ లైన్స్ భూ వినియోగపు హక్కు సేకరణ) నిర్మాణం గ్రామం మధ్యలో చేయకూడదని కృష్ణపట్నం గ్రామస్తులు హెచ్చరించారు. మరోచోట -మిగతా 2లో

## టిడ్కో కాలనీల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లతో మహిళలకు జీవనోపాధి

ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన


2లో

# టిడ్కో కాలనీల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లతో మహిళలకు జీవనోపాధి

- 30 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే లక్ష్యం
- ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన
- ప్రగతినగర్‌లో ఎలీప్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ సందర్శన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా హైదరాబాద్‌లోని ప్రగతినగర్‌లో మహిళా పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ (ఎలీప్) ఆధ్వర్యంలోని ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వారి బృందం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు ఏపీ మున్సిపల్ శాఖ వేగంగా అడుగులు ముందుకు వేస్తుందన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకోగా.. పట్టణ ప్రాంతాల్లో 30 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని టార్గెట్‌గా పెట్టుకున్నారన్నారు. దీనికోసం ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కొంతకాలంగా అధ్యయనం చేస్తోందన్నారు. రాష్ట్రంలోని టిడ్కో గృహాల్లో నివసించే మహిళల ద్వారా ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పి వారికి జీవన భృతి కల్పించాలని నిర్ణయించిందన్నారు. టిడ్కో నివాస సముదాయాల్లో ఖాళీ స్థలాలున్న 163 ప్రాంతాల్లో పట్టణ పేదరిక సంస్థ ద్వారా లైవ్‌లీ హుడ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ జీవనోపాధి కేంద్రాల్లో (లైవ్‌లీ హుడ్ సెంటర్‌లు) మహిళలకు వివిధ నైపుణ్యాలకు శిక్షణ ఇవ్వడంతోపాటు వారితో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేయిస్తారన్నారు.

అయితే ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఏయే యూనిట్ల ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుంది.. ఎలాంటి సాంకేతిక ఉపయోగించాలనే దానిపై అధ్యయనం చేస్తున్నారన్నారు. కార్యక్ర మంలో మెప్మా, టిడ్కో ఎండీలు, పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని..

### బెజవాడ మేఘనాథ్ సింగ్ ప్రత్యేక పూజలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆరోగ్యం కుదుటపడి ఆయన తొందరగా కోలుకోవాలని కోరుతూ టీడీపీ నాయకులు బెజవాడ మేఘనాథ్ సింగ్ శుక్రవారం నెల్లూరు దర్గా మిట్టలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ముందు 108 టెంకాయలు కొట్టి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేపట్టిన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని చెప్పారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్న ఆయన త్వరగా కోలుకొని తిరిగి గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు అరుణమ్మ, గాలిమోష మీరాబాయి, నరేష్, అంకోజీ, సుబ్బారెడ్డి, మధురెడ్డి, సాయి, సూరి, వెంకటేష్, సురేష్, చంద్రమౌళి, కరిముల్లా, రహమతుల్లా, సుధారాణి, ఉమామహేశ్వరి, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ మహానేత మహాత్మా జ్యోతిబా పూలే

*(మొదటి పేజీ తరువాయి)*

విద్యకు పెద్దపీట వేస్తున్నాయని చెప్పారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కూడా గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతి, విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఆలోచన చేస్తూనే వున్నాయని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన విద్యావిధానం అమలుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో కూడా విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా శ్రద్ధపెడుతున్నారని, ఎలాంటి కార్యక్రమాలు అమలుచేయాలో కూడా తాము చర్చించినట్లు మంత్రి చెప్పారు. తన నియోజకవర్గమైన ఆత్మకూరులో బాలికా విద్యకు పెద్దపీట వేస్తూ అనేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం నుంచే బీసీ బాలికల జూనియర్ కళాశాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

### బీసీల సంక్షేమమే లక్ష్యం : మంత్రి ఆనం

ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీలకు అండగా ఉంటూ.. అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చేనేత వర్గాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. హ్యాండ్‌లూమ్స్ కార్మికులకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్ వాడే కార్మికులకు నెలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. బీసీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు చేయూతనందించేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. 2025-26 సంవత్సరంలో రూ.896 కోట్ల సబ్సిడీ కోసం బడ్జెట్‌లో కేటాయించినట్లు చెప్పారు. ఆదరణ పథకం-3 ద్వారా వివిధ చేతివృత్తుల వారికి పనిముట్లు పంపిణీ కోసం ఆదరణ-3 పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. 2025-26లో ఆదరణ-3 పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా రెండు కిలోవాట్ల కెపాసిటీ రూ.1.20లక్షలు విలువ గల సోలార్ ప్యానల్స్‌ను కేంద్రప్రభుత్వం 60వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు సబ్సిడితో అందిస్తుందని చెప్పారు. కేవలం రూ.40వేలు మాత్రమే లబ్ధిదారులు ఖర్చుపెడితే జీవితాంతం ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుంటూ, మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతినెలా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమచేస్తుందన్నారు. బీసీ యువత ఉద్యోగ అవకాశాల పెంపుదల కోసం బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. సివిల్ సర్వీసు ఉద్యోగాలు, ఇతర ఉన్నత ఉద్యోగాలు పొందేలా ఈ స్టడీ సర్కిళ్లు ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్‌సి పరీక్షల్లో విజయం సాధించేలా బీసీ యువతకు రాష్ట్రంలోని 26 జిల్లాలో జిల్లాకు 220 మంది చొప్పున 5720 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డిఎస్‌సి కోచింగ్‌ను ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 47 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మూడు నెలల శిక్షణ అనంతరం రూ.6200 విలువ గల కుట్టుమిషన్‌ను ఉచితంగా అందించి మహిళలు స్వశక్తితో జీవించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తొలుత పలువురు బీసీ సంఘ నాయకులు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని కోరగా, ఇందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా వుందని, అయితే ఇది రాజ్యాంగపరమైన అంశమని, కేంద్రప్రభుత్వం ఆమోదించిన వెంటనే అమలుచేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని, చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రంలో బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అలాగే నెల్లూరులో బీసీ భవన్ పూర్తి చేయాలని పలువురు కోరగా, రూ.5.27 కోట్లతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు తీసుకుంటు న్నట్లు మంత్రి చెప్పారు. జిల్లాలోని బీసీ జూనియర్ కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, మెరుగైన వసతులు లేవని మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. వందలాది కోట్ల రూపాయలను బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చుచేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ భావాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతిఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగాలని, సామాజిక న్యాయంతోనే అట్టడగు వర్గాల అభ్యున్నతి సాధ్యమని నమ్మి జీవితాంతం పేదవర్గాల కోసం పనిచేసిన మహానేత పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి భవిష్యత్ తరాలకు ఆ మహనీయుని గొప్ప భావాలు అందించాలని ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలా దేవి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, పలువురు బీసీ సంఘనాయకులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయమా.. గ్రామాన్ని తరలించడమా.. ఏదో తేల్చండి !

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ నిర్మాణం చేసుకోవడం.. లేకుంటే కృష్ణపట్నం గ్రామాన్ని తరలించి మరోచోట పునరావాసం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం అర్కాటిపాలెం గ్రామం వెంబడి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధి కారులు రెవెన్యూ అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సైట్ ఇంజనీర్ ప్రమోద్, తహసిల్దార్ స్వప్నతో పాటు గ్రామస్తులు హాజరయ్యారు. రెండు గ్రామాల మత్స్యకారులు తోపాటు స్థానికులు కూడా రావడం జరిగింది. 12 గంటలకు గ్రామసభ ప్రారంభమైంది. గ్రామాల నడుమ ప్రమాదకరమైన పెట్రోలియం పైపులైన్ ఏర్పాటు వ్యతిరేకిస్తున్నామని జనం హెచ్చరిక చేశారు. ఈనేపద్యంలో గ్రామస్తులు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా తమ అభిప్రాయాన్ని తెలియపరిచారు. గ్రామంలో జనవాసాల మధ్య పెట్రోలియం పైపులైను ఏర్పాటు చేస్తే సహించే ప్రసక్తే లేదని అన్ని రాజకీయ పార్టీలతో పాటు గ్రామస్తులు ముక్తకంఠంతో ఏక వాక్యం తీర్మానంతో ప్రాజెక్ట్ అధికారులకు తెలియజేశారు. పైప్‌లైన్‌కు ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉందన్న ప్రాజెక్ట్ అధికారుల్లో కలిగింది. పైప్‌లైన్ ఏర్పాటు చేయాలంటే ముందు గ్రామాన్ని తరలించండి.. లేదంటే ప్రత్యామ్నాయంగా మరో ప్రాంతం భూమి చూసుకోవాలంటూ గ్రామస్తులు అల్టిమేటం ఇచ్చారు.

### ప్రభుత్వ భూమి చాలా ఉంది.. అక్కడికి వెళ్ళండి !

కృష్ణపట్నం గ్రామపంచాయతీ పరిధిలో చాలా ప్రభుత్వ భూమి ఉందని అక్కడ పెట్రోలియం పైపు లైను నిర్మాణం చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరం లేదని గ్రామస్తులు సూచించారు. రిలయన్స్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో రొంట మల్లయ్య కాలువ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని ఉపయోగించుకోవాలని గ్రామాన్ని వదిలి పెట్టాలని గ్రామస్తులు తెలియజేశారు. ఇష్టానుసారంగా మ్యాపు తయారు చేసి అధికారులు గ్రామస్తుల జీవితాలతో చెలగాటమారుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలుష్యంతో జబ్బులు బారిన పడుతున్నామని ఇంకా పెట్రోల్ తీసుకువచ్చి మా ప్రాణాలు తీస్తారా అంటూ శవాలపైన నిర్మాణం చేస్తారా అంటూ గ్రామస్తులు విమర్శించారు. దీంతో సైట్ ఇంజనీర్ ప్రమోద్ సమాధానం చెప్పుకోలేక నీళ్లు నమిలారు. గ్రామస్తుల అభిప్రాయానికి వ్యతిరేకంగా ఏమీ చేయ మని ఆయన సమాధానం చెప్పారు. గ్రామంలో పైప్‌లైన్ నిర్మాణానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని, గ్రామసభలో జరిగిన విషయాలను వాస్తవంగా నివేదిక రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలని గ్రామస్తులు ఆయనకు తెలిపారు. ఆయన గ్రామస్తుల విజ్ఞప్తి పట్ల సైట్ ఇంజనీర్ అంగీకరించారు. ప్రజా వ్యతిరేక అభిప్రా యాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని ప్రాజెక్టు అధికారి కృష్ణపట్నం గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పైప్‌లైన్ నిర్మాణం వ్యతిరేకిస్తున్నామని గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, రాగాల శివకృష్ణ, కోదండ రామయ్య, సతీష్, శ్రీనివాసులు, కరణం ఏడుకొండలు, నగేష్‌శర్మ, పసుపు లేటి గోవిందయ్య, చిన్న, భవాని శంకర్, కాపులు గోవిందయ్య, బుచ్చింగారి పోల య్య, ఏడుకొండలు, అధికారులు పాల్గొన్నారు.

### కుల వివక్ష, అణచివేతలపై పోరాడటమే

# జ్యోతిబాపూలే ఆశయాలను సాధించడం : కేవీపీఎస్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశ సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. గత 150 సంవత్సరముల క్రితమే భారతదేశం లోని కుల వివక్ష అంటరానితనం, అసమానతనలను రూపుమాపేందుకు ఆనాటి బ్రాహ్మణ ఆదిపత్యం పై పోరాడి సమ సమాజ స్థాపన కోసం కృషిచేసిన మహనీయుడని, మనువాదుల కబంధహస్తాల్లో నలిగిపోతున్న విద్యను అందరికీ అందించాలని పరితపించారనీ, ఇందుకోసం శూద్ర కులాల వారికి అక్షర జ్ఞానాన్ని అందించేందుకు కృషి చేశాడనియన్నారు. మహిళలకు విద్య అందించేందుకు తన భార్యకు చదువు నేర్పించి భారతదేశంలోనే మొట్ట మొదటి మహిళా టీచర్‌గా తయారుచేసి మహిళలకు విద్యను అందించి నటువంటి మహనీయుని, బానిసత్వం నుండి విముక్తి కావాలని, ఆదిపత్యం అంతం కావాలని తను రచించిన గులాం గిరి పుస్తకం ద్వారా తెలియజేశారని, సత్యశోధక సమాజాన్ని స్థాపించి వితంతువులకు పునర్వివాహాలు



జరిపించారని అలాంటి మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకొని పోవడమే పూలేకి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గంప సుధీర్, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ అల్లాడి గోపాల్, పచ్చ కిరణ్ నందిపాటి మాలకొండయ్య, శ్రీపతి, వెంకయ్య, నూకలపాటి మోహన్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, మల్లె సింహగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల విద్యాప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల వారికి చదువు నేర్పించాలని ఉద్దేశంతో ముఖ్యంగా శూద్రులు అంటరాని వారికి మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి చదువులు నేర్పిన విద్యాదాత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని అందుచేత మొట్టమొదటిగా తన సతీమణి సావిత్రిబాయి పూలేని చదివించి మొట్టమొదటి స్త్రీ ఉపాధ్యాయురాలిగా చేసి అనేకమంది మహిళలను విద్యావంతులుగా చేసిన గొప్ప వ్యక్తిగా మహనీయునిగా పేర్కొన్నారు. కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కలిగించి వారి హక్కుల కోసం పోరాడే సాధికారిక కల్పనకు కృషిచేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా పేరుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో నీలం పెరుమాళ్ళు గంగపట్ల వెంగ య్య కోడూరు నాగిరెడ్డి దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి కొండపల్లి వెంకటేశ్వర నాయుడు కృష్ణయ్య ఏగినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శుక్రవారం వంచన పుస్తకాన్ని 2019-24లో జరిగిన ప్రభుత్వ పాలనను విశదీకరిస్తూ స్పెక్ట్రమ్ పబ్లిషర్ అధినేత మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సామాజికవేత్త, పాత్రికేయులు డాక్టర్ డి.ఉదయ్ కుమార్ రచించిన వంచన పుస్తకాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసిపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు జరిగాయని విధ్వంసాలు సృష్టించి అరాచక పాలనను జరిగించారని తెలిపారు. వీటన్నిటిని పుస్తకంలో పొందుపరుస్తూ రచయిత వివరణ తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు పోతుందన్నారు. పుస్తక రచయిత మాట్లాడుతూ.. మొదటి కాపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేయడం జరిగిందని రెండవ కాపీని కావలిలో ఆవిష్కరించడం



జరిగిందని, ఈ పుస్తకాల ముద్రలకు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, శ్రీదేవి చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరువీధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియుల మూలపురుషుని జయంతి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు మూలాపేటలోని శ్రీ ద్రౌపది సమేత శ్రీకృష్ణ ధర్మరాజస్వామి వారి దేవస్థానంలో అగ్ని, వన్నియకుల క్షత్రియుల మూలపురుషుడు ' రుద్రవన్నియ మహారాజు 'వారి జయంతి,



(జంబూమహర్షి) యాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్నికులక్షత్రియ సంఘ నాయకులు, కులప్రముఖులు, మూలాపేట, ఫతేఖాన్ పేట, కామాటి నవాబుపేట తదితర పట్టణప్రాంతాలు, ముత్తుకూరు, కావలికి చెందిన కులప్రముఖులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్బంగా దేవస్థానంలో మూలవర్లకు, ద్రౌపది అమ్మవారి ఉత్సవ మూర్తులకు విశేష అలాంకారం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకొంది. నెల్లూరు జిల్లా జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ మాట్లాడుతూ.. తమ సంఘం ఆధ్వర్యంలో తమ అగ్నికుల క్షత్రియుల మూలపురుషుని జయంతి సందర్భంగా రెండవ సంవత్సరం ఈ యాగం నిర్వహిస్తున్నా మని చెప్పారు. జంబుమహర్షి నిర్వహించిన మహాయాగం, రుద్రవన్నియ మహారాజు ఆవిర్భావంకు సంబందించిన చారిత్రక, పౌరాణిక అంశాలను వివరించారు.

## పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం : ఎంపీపీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన వ్యక్తిమహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని, స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని, సమసమాజ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యమంలో ఈవోపీఆర్డి రామయ్య, ఏపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# గావ్ చలో అభియాన్

### ఎమర్జెన్సీలో అరెస్టు.. అయోధ్యకరసేవలో పాల్గొన్న వారికి సన్మానం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లిన గందవల్ల దశరథ రామయ్యను అయోధ్య రామ మందిరం ఉద్యమంలో కర సేవలో పాల్గొన్న కాసుల శ్రీనివాసులను మిడతల రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాయబెరిలి ఎన్నికపై ఎంపీగా ఇందిరాగాంధీ ఎన్నిక చల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పునివ్వడంతో దేశంలో ఎమర్జెన్సీని విధించారు. ఆ సమయంలో ప్రజాస్వామ్య వాదులందరినీ జర్నలిస్టులను జన సంఘం నేతలను అరెస్టు చేశారు. హక్కుల కొరకు పోరాటం జైల్ భరోసంఘటనలు మూలంగా ఈరోజు ప్రజాస్వామ్యం ఈరోజుప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే.శివకుమార్, పద్మావతి, నాగలక్ష్మి. మనోశ్రావ్య. కావటి శిరీష, విజయలక్ష్మి, నాగేంద్ర సింగ్, వీర రాఘువులు ఏవి సుబ్బయ్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు బహుకరణ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం తిమ్మసముద్రంలోని పాఠశాల విద్యార్థులకు 'అక్షర జిజ్ఞాస ట్రస్ట్' ఆధ్వర్యంలో అశోకుడు, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని యమునా సుబ్రహ్మణ్యం భోజన ప్లేట్లను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు మహాపురుషులను ఆదర్శంగా తీసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్లేట్లు బహుకరణ సంతోషనీయమని ఇలాగే దాతలు ముందుకు రావాలని కోరారు. తదుపరి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో లేటి చెన్నమ్మ, లేటి సుబ్బయ్య, కే.వేణుగోపాల్, లేటి జ్యోతి, జిజ్ఞాస మణిలు పాల్గొన్నారు.

# బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పూలే జయంతి సందర్భంగా బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో కావలి ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బ్లడ్ వారియర్స్ టీం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 40 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి హాజరైన నాయకులు వైద్యశాల సిబ్బంది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత దేశంలో జ్యోతిరావు పూలేకు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే యొక్క భార్య సావిత్రిబాయి పూలే అని దేశ సేవ కోసం పూలే దంపతులు ఆదర్శ దంపతులయ్యారు. పూలే దంపతులు మహిళలకు బాలికలకు విద్యను అందించిన ఘనత వారికే దక్కుతుందని తెలిపారు. అలాగే ఆరోజు పూలే దంపతులు త్యాగ ఫలితమే నేడు ఈ ప్రపంచంలో ఉన్న జ్ఞానం ముఖ్యమంత్రి ప్రధాన మంత్రులు కూడా ఉండడం విశేషం. ఈ కార్యక్రమంలో బిసి ఐక్య భవన్ ప్రధాన కార్యదర్శి చిన్ని వర ప్రసాద్



జనసేన నాయకులు అలహరి సుధాకర్ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘం సహాయ కార్యదర్శి ముక్కు మురళి మోహన్, బీసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరితీ గోవింద్ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పద్మావతి, రక్త కేంద్ర మెడికల్ అధికారి డాక్టర్ విజయవాణి, డాక్టర్ రోహిత్ పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ట్రంక్ రోడ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్మించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి యువకులపై పోరాడి మహిళ విద్యకు అవశేషంగా కృషిచేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు. సమాజంలో కుల, వ్యవస్థ నిర్మూలన స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు అని వారి చేసిన సేవలను కొనియాడారు. విత్తినే ఆయుధంగా అందించిన పూలే మహాశయ, ఆశయ సాధనకు మనందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. కావలి నియోజకవర్గం లోని ప్రజలందరికీ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహాత్మ జ్యోతిరావు పూలే అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూడా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కావలి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.

### బాబా సాహెబ్ చిత్రపటాల ఆవిష్కరణ

# నా పూర్వ జన్మ సుకృతం : జిల్లా జడ్జి యామిని

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టుల సముదాయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలను ప్రతి కోర్టు హాలులో ఆవిష్కరించడం తన పూర్వ జన్మ సుకృతం అని నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని పేర్కొన్నారు. గురువారం బహుజన లాయర్స్ ఫోరం న్యాయ వాదుల కోరిక మేరకు రాష్ట్ర హై కోర్టు సహకారంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను ప్రతి కోర్టు హాల్ నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర కోశాధికారి కడింపాటి అనురాధ, బి ఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.బాబా, కడింపాటి అనిల్, విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ అడ్వకేట్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుడుముల రవి కుమార్, మరో సీనియర్ లాయర్ నక్కా శ్రీనయ్య సాగర్, కాకి శాంతికుమార్, ఝాన్సీ



ఇతర సీనియర్ లాయర్స్ బిఎల్ఎఫ్ జిల్లా కమిటీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీఎస్‌యూలో స్ట్రెస్ మేనేజ్మెంట్ అవగాహన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, సర్ సీవీ రామన్ సెమినార్ హాల్‌లో శుక్రవారం 'స్ట్రెస్ మేనేజ్మెంట్'పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా రిజిస్ట్రార్ డా. కె.సునీత, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ నాగేశ్ బట్లపేనుమర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్ మాట్లాడుతూ.. వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడిని గుర్తించి, ధ్యానం, యోగా, సమయపాలన వంటి సాధనలతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం డాక్టర్ సునీత మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు భావోద్వేగ స్థిరత్వాన్ని కూడా పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, డా. మధుమతి, డా. ప్రభాకర్, డా. ఉదయశంకర్ సహా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన బాంధవుడు పూలే



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజలందరి సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన పోరాట యోధుడు విప్లవ జ్యోతి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని సీనియర్ న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి న్యాయ వాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తన ధర్మపత్ని సావిత్రిబాయి పూలేకు అక్షర జ్ఞానం కల్పించి ఆ అక్షరంతో మహిళా లోకానికి రక్షణ కల్పించిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని న్యాయవాదులు స్మరించుకున్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్త కేంద్ర ప్రభుత్వ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉమామహేశ్వర్ సుందరయ్య బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ న్యాయవాదులు దాసు గురుకుమార్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కనకాద్రి అధిక సంఖ్యలో యువ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై ఊరేగిన శ్రీ చెన్న కేశవుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజ మూర్‌లోని ఎర్రబల్లి పాలెం నందు వెలసివున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారు గరుడ వాహనంపై ఊరేగారు నడి మూరు భక్తులు ఉదయ కర్తలుగా స్వామి వారి పూజా కార్యక్రమాలు కుసంబంధిం చిన సామాగ్రినీ భజంత్రీలు మంగళ వాయిద్యాల మధ్య శ్రీ చెన్నకేశవ హేయ్ చెన్నకేశవ నామాలతో ఆల యానికి చేరుకున్నారు. ఉభయ దాతలు తెచ్చిన పూజా సామగ్రితో స్వామి వారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించారు. స్వామివారిని సుగంధ పరిమళ పుష్పాలతో పుష్ప మాలలతో అలంకరించి గరుత్మంతుని పై ఉంచారు వేద పండితుల ఆధ్వర్యంలో ఊరేగింపు వేదికపై అధిష్టిం పజేసి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారుభక్తులు ఏర్పాటుచేసిన చలువ పందిళ్లలో స్వామివారు సేదతీరుతూ భక్తులను కటాక్షించారు కాయ కర్పూరం నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్ రెడ్డి లుపర్యవేక్షించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## గ్రామాల్లో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయు కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం శుక్రవారం మనకిదిన్నె గ్రామ పంచాయతీలు ఇంటింటికి చెత్తను సేకరించే కార్యక్రమంలో కావలి ఎంపీడీవో సి.హెచ్. శ్రీదేవి పాల్గొన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు తడిచెత్త పొడిచెత్తను వేరు చేసి పంచాయతీ గ్రీన్ అంబాసిల్లకు ఎలా అందజేయాలో అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తడిచెత్త పొడిచెత్తను వేరు చేసి ప్రతిరోజు మీ ఇంటి దగ్గరకు వచ్చే పంచాయతీ గ్రీన్ అంబాసిలకు అందజేసిందిగా ప్రజలకు తెలిపారు. అలాగే గ్రామాలను స్వచ్ఛ గ్రామంగా ఉండాలని అలాగే ఎక్కడ కూడా అపరిశుభ్రంగా ఉండకుండా ఉండేందుకు తడి, చెత్త పొడి చెత్త రెండు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విస్తరణ ఇన్‌చార్జ్ అధికారి, పంచాయతీ కార్యదర్శి గీత గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## వింజమూరు బీసీ కాలనీలో పౌష్టికాహార దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బీసీ కాలనీ నందు శుక్రవారం అంగన్వాడి కేంద్రాల పరిధిలో కార్యకర్తలు శారద మౌనిక సంపద లక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుజాత పర్యవేక్షణలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని పద్మజాకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గర్భవతులు బాలింతలు చిన్నారులు పోస్టాహారం లోపం లేకుండా అంగన్వాడీ కార్యకర్తలు ఆయా పరిధిలోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెళ్లిరోజులు సంరక్షణ గురించి తెలియజేయాలన్నారు. గర్భవతులు బాలింతలు ఆకుకూరలు తదితర పోషకాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రం ద్వారా అందరికీ అందజేస్తున్నామని పాలు గుడ్డు తదితరాలతో తమ పోషకాహార లోపాలు తగ్గించుకోవాలన్నారు చిన్నారుల పెరుగుదలను గుర్తించి వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువులను తూచి వారి తల్లులకు తెలియజేయాలన్నారు. అలాగే పిల్లల్లో వచ్చే ఊబకాయం గురించి ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు కిశోర బాలికలు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

# ఛైర్ పర్సన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం

- బుచ్చి పట్టణంలో చలివేంద్రలు ఏర్పాటు చేస్తాం
- పేద ప్రజల దాహార్తి తీర్చే కార్యక్రమంలో దాతలు ముందుకు రావాలి
- ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చే పుణ్య కార్యంలో దాతలు భాగస్వాములు కావలని కోరారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి. స్థానిక బెజవాడ గోపాలరెడ్డి పార్క్ సమీపంలో ఆమె చలివేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ.. ఓ పూట భోజనం చేయకపోయినా తట్టుకోగలరు గానీ మండు వేసవిలో ఓ గంటనీళ్ల తాగకపోతే దాహంతో గొంతెండి పోతుందన్నారు. పరిసర గ్రామాల నుంచి నిత్యం వందలాదిగా జనం ఏదొక పనిపై బుచ్చి పట్టణానికి వస్తుంటారని అందరు వాటర్ బాటిల్స్ కొని తాగలేరన్నారు. కొని తాగాలన్నా కొన్ని చోట్ల వాటర్ బాటిల్స్ అందుబాటులో ఉండవని అటువంటి వారికి ఈ చలివేంద్ర ఎంతో ప్రయోజనకరంగా వుంటుందన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వేసవి సందర్భంగా పేదలకు ఉపయోగ పడే చలివేంద్రలు ఏర్పాటు చేసి ప్రజలకుదాహార్తి తీర్చాలని కోరారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతి తరుపున పట్టణంలోమరో నాలుగు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్ల వైష్ణవి, కత్తి నాగరాజు, కత్తి శ్రీదేవి, టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఏఈలు వెంకటేష్, పూజితలతోపాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడులో జ్యోతిరావు పూలే జయంతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహార వారోత్సవాలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** వారోత్సవాల్లో భాగంగా చేజర్ల మండలంలోని మాముడూరు పంచాయతీలోని మాముడూరు-1 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సునీలత ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ సురేఖ పాల్గొని పౌష్టికాహారం లోపం వల్ల వచ్చే వ్యాధులు, రక్తహీనత, గురించి తల్లులకు వివరించారు. చిరు ధాన్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్ షేక్ జమీల, వెంకటేశ్వర్లు, శిరీష, ఏఎన్ఎం కామేశ్వరి, మమత, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# గాంధీ ఆశ్రమంలో కస్తూర్బా గాంధీ జయంతి కార్యక్రమం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు ఎన్.వెంకటేశ్వర ప్రసాద్ కస్తూర్బాగాంధీ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. కస్తూర్బా గాంధీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలకులనుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం లభించడానికి పోరాడిన సమరంలో మహాత్మా గాంధీకి ధర్మపత్ని అయినటువంటి కస్తూరిబాయి తనదైన సేవలను అందించారని అన్నారు. ఆయన నడిచిన బాటలోనే నడుస్తూ, మహిళల్లో చైతన్యం పెంపొందించడంలో ఈమె సేవలు అమోఘం అని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన తిరుగుబాట్లలో పాల్గొన్న కస్తూరిబాయి కూడా నెలలపాటు కఠిన కారాగార శిక్షను అనుభవించారన్నారు. గాంధీ జైల్లో వున్న సమయంలో కొన్నిసార్లు ఆయన స్థానంలో ఈమె పనిచేశారు అని తెలిపారు. కమిటీ సభ్యురాలు షేక్ అల్లా బక్షులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ధర్మపత్ని అయినటువంటి కస్తూర్బా గాంధీ జయంతికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దువ్వూరు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కస్తూర్బా గాంధీ గొప్ప శక్తిమంతమైన మహిళ, మహాత్మా గాంధీ బీహార్‌లోని చంపారన్‌లో నీలిమందు రైతుల హక్కుల కోసం పోరాడుతున్నప్పుడు, కస్తూర్బా గాంధీ తన భర్త అయినటువంటి మహాత్మా గాంధీతో కలిసి మహిళల సంక్షేమం కోసం పనిచేశారని పేర్కొన్నారు. 1922లో ఆమె గుజరాత్‌లోని బోర్సాద్‌లోజరిగిన శాసనోల్లంఘన లేదా సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. 1930లో కస్తూర్బా గాంధీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనలేకపోయినప్పటికీ, ఆమె అనేక ప్రచారాలలో పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్లారు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసరెడ్డి, బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యులో జ్యోతిరావు పూలే జయంతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించు కొని ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. కె.సునీత పాల్గొన్నారు. ఆమె మహాత్మ పూలే చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "పూలే గారి ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకాలు కావాలి" అన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, ఇతర ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మ పూలేకు నివాళులు అర్పించారు.

# ప్రపంచ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవం 2025 సందర్భంగా, ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నాడీ సంబంధిత రుగ్మతలలో ఒకటైన పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన నిర్వహించారు. శుక్రవారం అపోలో హాస్పిటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అపోలో ఆసుపత్రి డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, అపోలో ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ బిందు మీనన్, న్యూరాలజిస్టులు డాక్టర్ రష్మీ, డాక్టర్ ముత్తరాజు శివ శంకర్‌లు పాల్గొని ప్రజలలో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం, సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరచడం రోగులు, సంరక్షకులు ఎదుర్కొంటున్న శారీరక, భావోద్వేగ, సామాజిక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెడుతుందని సూచించారు. ప్రకంపనలు, దృఢత్వం, కదలిక మందగించడం. సమతుల్యత ఇబ్బందులతో కూడిన పార్కిన్సన్స్ వ్యాధి తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడుతుంది. నిర్ధారణ చేయబడదు, ముఖ్యంగా దాని ప్రారంభ దశలలో వృద్ధాప్య జనాభాతో, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి భారం వేగంగా పెరుగుతోంది. దీని ప్రాబల్యం పెరుగుతున్నప్పటికీ, అవగాహన, రోగ నిర్ధారణ, దీర్ఘకాలిక నిర్వహణలో గణనీయమైన అంతరం ఉంది. పార్కిన్సన్స్ బారిన పడిన వారికి మద్దతు ఇచ్చే దాని కారణాలు, నివారణపై పరిశోధనను ప్రోత్సహించే కరుణ సమాచారం ఉన్న సమాజాన్ని సృష్టించడం దీని లక్ష్యమని తెలిపారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో అపోలో ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ప్రతిష్ట చర్యలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దోమలను నిర్మూలించేందుకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సహాయ మలేరియా అధికారి వి.నాగార్జున రావు తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని చంద్ర మౌళి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని గాంధీ నగర్ 1 సచివాలయం వీధిలో లార్వా సర్వే, పీడీపీల వర్క్, ఫీవర్ సర్వే మొదలగు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకోవాలని దోమల పెరుగుదల జరగకుండా చూసుకోవాలని తెలియజేశారు. రాత్రిపూట నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని స్తోమత ఉన్నవారు ఇంటిని మస్కిటో స్క్రీనింగ్ చేయించుకొని కీటక జనిత వ్యాధుల కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు సీజనల్ మార్పుల వలన పట్టణ పరిధిలో అక్కడక్కడ వైరల్ జ్వరాలు ప్రబలుతున్నాయి. కావున ప్రజలు దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఇంటి పరిసరాలలో పారిశుధ్యం మెరుగుపరచుకొని సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ నెల్లూరు-1, ఆరోగ్య కార్యకర్త, ఆశాలు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో పూలే జయంతి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. తహసిల్దార్ స్వప్న, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఇతర సిబ్బంది హాజరయ్యారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయంలో కూడా ఇదే కార్యక్రమాన్ని ఎంపీడీవో నాగమణి నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడారు. జ్యోతిరావు గొప్ప వ్యక్తిని కొనియాడారు. సమాజానికి ఎంతో సేవ చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ పదవికి వన్నె తెస్తా..

- సోమిరెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను
- సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తాను సర్పంచ్‌గా, సొసైటీ అధ్యక్షుడిగా పని చేశానని ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ పదవికి వన్నె తెస్తా.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. శుక్రవారం వెంకటాచలం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గాలి రామకృష్ణారెడ్డితోపాటు ఏఎంసీ కార్యవర్గానికి అభినందన సభ ఏర్పాటు చేశారు. అంతకుముందు సర్వేపల్లి క్రాస్ రోడ్డు నుంచి ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అభినందన సభకు సర్వేపల్లి నియోజకవర్గ నలుమూలల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సోమిరెడ్డి ఆశీస్సులతో మూడు పర్యాయలు మనుబోలు మండల టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం లభించిందని, ఈరోజు తనకు సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం కృంచారన్నారు. ఆయన నాపై చూపిన అభిమానాన్ని మరిచిపోలేనన్నారు. తనపై పెట్టిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి పదవికి వన్నెతెస్తానన్నారు. ఆయన పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. తనకు వ్యవసాయం తప్పితే మరో పని తెలియదని, ఎకరాకు ఐదు పుట్లు ధాన్యం పండించకపోతే తృప్తి ఉండదన్నారు. స్వతహాగా రైతునైన తనకు సహచర రైతులకు ఉపయోగపడేలా ఏఎంసీ చైర్మన్ పదవి దక్కడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. రాజకీయంగా ఊహ తెలిసినప్పటి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిమానిగానే ఉన్నానన్నారు. గతంలో దివంగత యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి పార్టీ మారుదామనే ప్రతిపాదన తెచ్చినప్పుడు సోమిరెడ్డి వెంటే టీడీపీలోనే కొనసాగుతామని తేల్చిచెప్పామన్నారు. ప్రజలు ఏ సమయంలో పిలిచినా పలికే నాయకుడైన సోమిరెడ్డి మనకు దక్కడం సర్వేప్ల చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అన్నదాతలు ఇబ్బందిలో ఉన్నారంటే ఒక్క క్షణం కూడా ఆలస్యంగా స్పందించే నాయకుడని గర్వంగా చెబుతున్నానన్నారు. తనను ఆశీర్వదించేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి కదలివచ్చిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశం మొట్టమొదటి మహాత్మా బిరుదాంకితులు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సాధికార సమితిల కన్వీనర్ పిఎల్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భిన్నవర్గాల కోసం మహిళా వికాసం మూఢనమ్మకాలపై దురాగాతాలపై పేద బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచి ఈ దేశంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తద్వారా అందరూ సమానత్వంతో జీవించాలని బాలిక విద్య కోసం మహిళా వికాసం కోసం విశేష కృషి కల్పిన మహనీయులు జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా వక్తలు కొనియాడినారు. నేడు బడుగు బలహీనవర్గాలందరూ కూడా రాజ్యాధికారంలో వాటా కలిగి ఉన్నారంటే అది ఆ మహనీయులు జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించినందువలనే, ఈరోజు రాష్ట్రంలో గాని దేశంలో గాని బడుగు బలహీన వర్గాలు రాజ్యం చలాయిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాలిసెట్టి, గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అన్నం దయాకర్ గౌడ్, జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కపిరి శ్రీనివాసులు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంచి జ్ఞానేంద్ర, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల స్వామి, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఉప్పు భాస్కర్, బీసీ ఫెడరేషన్ నాయకుడు గంధం అంకయ్య, చేనేత ఐక్యవేదిక కన్వీనర్ ఆశ సురేష్, బీసీ సెల్ నగర్ కన్వీనర్ ఆర్‌కేటి రాజా, బాపనపల్లి శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అందరూ ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలం

## బీసీలను గుర్తించండి : బీసీ సంఘాల నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీసీ సంఘాలతోపాటు అన్ని బీసీ కుల సంఘా లు ఐకమత్యంగా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ముందుగా జ్యోతిరావు పూలే సావిత్రి విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బీసీ కుల గణనపై నేతలు మాట్లాడుతూ.. బీసీ జనాభా దామాషా ప్రకారం మా వాటా అన్ని రంగాల్లో మాకు రావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్ని రాజ కీయ పార్టీల నేతలు తమకు సంపూర్ణ మద్దతు తెలిపారని వారందరికీ బీసీ సమన్వయ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ బొమ్మి నాగ కిషోర్ యాదవ్, బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ బుధవరపు బాలాజీ నేత అన్నారు. జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని బీసీలందరూ సంఘటితమై రానున్న రోజుల్లో రాజకీయపరంగా ఉద్యోగ పరంగా విద్యాపరంగా అన్ని రంగాల్లో తమకు రావాల్సిన వాటాను సాధించుకునేందుకు ఈ వేదిక ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. ఐకమత్యంగా ఉండి పెండింగ్లో ఉన్న బీసీ సమస్యలను అదేవిధంగా నెల్లూరులోని బీసీ భవన్‌ను త్వరగా పూర్తి చేసే విధంగా కూటమి ప్రభుత్వానికి అందరం కలిసికట్టుగా బయలుదేరి ప్రభుత్వానికి తెలియజేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బూదాటి రాదయ్య, బీసీ సంఘ సీనియర్ నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ భాస్కర్ గౌడ్, పలమల శ్రీహరి యాదవ్, తాళ్లూరు రాము, కిన్నెర మాలకొండయ్య, నక్క దినేష్ పద్మజ యాదవ్, విజయమ్మ, రామనాథం రాజశేఖర్, సోమ గోపాల్ అన్ని రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు.

## డిగ్రీ పరీక్షలు ప్రారంభం..

## ఇద్దరు డీబార్

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డిగ్రీ 2వ సెమిస్టర్ (రెగ్యులర్, సప్లి) పరీక్షలు 11 ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 9,450 మంది విద్యార్థులలో 8,873 మంది హాజరయ్యారు. 577మంది గైర్హాజరయ్యారు. నాయుడుపేట పరీక్షా కేంద్రంలో పరీక్షా నిబంధనలు ఉల్లంఘించిన ఇద్దరు విద్యార్థులను అధికారులు డీబార్ చేశారు.

## రీ సర్వే పై అవగాహన ర్యాలీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామంలో శుక్రవారం రీసర్వే పై రెవెన్యూ శాఖ అధికారులు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేశారు. గ్రామస్తులు సర్వేకు సహకారం అందించాలని విజ్ఞప్తి ర్యాలీ కొనసాగింది. తాసిల్దార్ స్వప్న, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండల డిప్యూటీ సర్వేయర్ అనురూప్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. భూముల సమస్యలు రీసర్వేలో పూర్తిస్థాయిలో పరిష్కారం చేపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని తహసిల్దార్, ఎంపీడీవో, కార్యాలయాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలును ఇన్‌చార్జ్ ఎంపీడీవో ప్రసాద్, తహసిల్దార్ కార్యాలయ డీటీ వెంకటేశ్వర్లు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సమాజానికి ఆయన చేసిన సేవలు కొనియాడి వారికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వివేక్, తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూలే బాట ఆదర్శనీయం : మాజీ ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి రావుపూలే బాట అందరికీ ఆదర్శనీయమని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని వైసిపి కార్యాలయంలో జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, వైసిపి నేతలతో విక్రమ్‌రెడ్డి పూలే 199వ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే అహర్ని శలు కృషిచేశారన్నారు. మహిళా విద్యకు ఆద్యుడు పూలే అని, ఆయన చూపిన మార్గమే నేటికీ మూలాధారంగా నిలుస్తుందని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, జిల్లా వైసిపి అధ్య క్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి ఎస్‌సివిభాగం రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఊకోటి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. దళిత, గిరిజన, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రాజ్యాధికార సాధనలో పూలే పాత్ర అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల బీసీ సంఘం ఉపాధ్య క్షులు తుమ్మల శ్రీనివాసులు, బీసీ సంఘం నాయకులు కోవూరు వెంకటే శ్వర్లు, మాడా రాదయ్య, నరసయ్య, బత్తురి మురళి, విశ్రాంత ఉద్యోగ స్తులు పిచ్చయ్య, వై.మస్తానయ్య, పైడాకుల సుధాకర్, కారంపూడి మోహన్, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులతో కలిసి సామూహిక అర్జీ సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుతగా నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం నుండి కార్మికులు, ఉద్యోగులు యూనియన్ నాయకులతో కలిసి కార్యాలయంలోకి వెళ్లి కమిషనర్‌ను కలవడానికి వెళ్ళగా, కమిషనర్ లేకపోవడంతో నగరపాలక సంస్థ మేనేజర్ ఇనయతుల్లకి సమస్యలతో కూడిన అర్జీని సమర్పించి సమస్యల తీవ్రతను వివరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాలకొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.అశోక్, మట్టిపాటి శ్రీనివాసులు, కామాక్షమ్మ, సుజాతమ్మ తాళ్లూరు లోకేష్, సలోమి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలకు అత్యంత ప్రయోజనకరం పౌష్టికాహారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అత్యంత ప్రయోజనకరం, అనివార్యమని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా తీసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నువ్వురుపాడు అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపివో సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల అవగాహనా కార్యక్రమంలో ప్రసంగించారు. పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేసి అందరికీ వాటిని గురించి నాగేశ్వరమ్మ వివరించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆమె ప్రసంగించారు. పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు అత్యంతావశ్యకమని, అందుకే ప్రభుత్వం పౌష్టికాహారం, పాలు, కోడిగ్రుడ్లు, బాలామృతం తదితరాలను అందిస్తుందని తెలిపారు. దాంతోపాటు తమకు అందుబాటులో లభించే వివిధ పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తబోదని ఆమె పేర్కొన్నారు. ఈఅంశాలపట్ల అందరికీ అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా ప్రతిఏటా సెప్టెంబరులో గ్రామగ్రామాన, వాడవాడలా ముమ్మరంగా అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహన పెంపొందించుకోవాలని, పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహరాలను లబ్దిదారులే తప్పకుండా వినియోగించుకోవాలని నాగేశ్వరమ్మ కోరారు. పౌష్టికాహారం అత్యంత ప్రయోజనకరమని, ఈ విషయాలు తెలిపేందుకే ప్రత్యేకంగా అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. కాబట్టి గర్భిణీలు, బాలింతలందరూ తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని నాగేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు డి.విజయలక్ష్మి, లక్ష్మినరసమ్మ, పద్మావతి, కవిత, కామేశ్వరి, ఆశాకార్యకర్త, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులు అధికారులు పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని బోయలచిరువెళ్ళ, పమిడిపాడు, నబ్బీనగరంలలో శుక్రవారం జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంద్వారా జరుగుతున్న పనులను రాష్ట్ర చీఫ్ క్వాలిటీకంట్రోల్ ఆఫీసర్ గోపీచంద్ పరిశీలించారు. జిల్లా డ్వామా పీడీ గంగాభవానితో, ఏపిడి, ఎంపిడివోలతో కలిసి ఆయన గ్రామాల్లో పనుల నాణ్యత, కొలతలు, రికార్డులను పరిశీలించారు. పమిడిపాడులో చెక్‌డ్యామ్ పూడికతీత పనులను పరిశీలించి సాంకేతికసహాయకులు సూచించిన ప్రకారం కొలతలు ప్రకారం పనులు చేసి పూర్తివేతనం పొందాలని ఆయన కూలీలకు సూచించారు. చెక్‌డ్యామ్ వద్ద కనీసం 15మీటర్ల దూరంలో త్రవ్వకం పనులు చేపట్టాలన్నారు. దాంతో కట్ట నిర్మాణం పటిష్టంగా ఉంటుందని, భూగర్భజలాలు పెంపొందుతాయని గోపీచంద్ పేర్కొన్నారు. కూలీలు వేసవి దృష్ట్యా ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు పనులు చేయాలని ఆయన సూచించారు. నబ్బీనగరంలో ఫారంఫామ్ పాండ్స్ (పంటకుంట)లను ఆయన పరిశీలించారు. పంట కుంటల వలన కలిగెడి ప్రయోజనాలను ఆయన వివరించారు. మెట్ట పొలాలలో సరిహద్దు కందకాలను కూడా ఈ పథకం ద్వారా నిర్మించుకోవాలని ఆయన కోరారు. దాంతో పొలాలకు రక్షణ, భూగర్భజలాలు పెంపు ఉంటుందన్నారు. సీతాఫలం, మామిడి తదితర పండ్ల తోటలు పెంచుకోవాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీపథకం ఏపిడి శంకరనారాయణ, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, జిల్లా క్వాలిటీకంట్రోల్ ఆఫీసర్ సతీష్‌బాబు, ఏపివో, సాంకేతిక సహాయకులు, క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ తొలిసామాజికసంస్కర్త జ్యోతిరావుపూలే : ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాజ్యోతిరావుపూలే దేశంలో తొలి సామాజిక సంస్కర్త అని ఆత్మకూరు ఎంపీడీఓ పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఎంపిడివో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి ఐజాక్‌ప్రవీణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ మహారాష్ట్రలోని సతారాజిల్లాలో జన్మించిన పూలే సత్యశోధక్‌సమాజ్ ద్వారా అనేక సంస్కరణ ఉద్యమాలకు నాంది పలికారన్నారు. బాలిక విద్యను, వితంతు విద్యను ఆయన ప్రోత్సహించారని, బలహీనవర్గాలకు, మహిళలకు ఆత్మగౌరవం పెంచారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన 12సంవత్సరాల వయసులో 9సంవత్సరాల సావిత్రీబాయిపూలేను వివాహమాడారన్నారు. ఆమె ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలుగా, మార్గదర్శిగా నారించారని ఎండివో తెలిపారు. కుల, మత వివక్షలేని సమాజం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండివో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌యిజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజికసంస్కర్త జ్యోతిరావుపూలే : ఎంవీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మాజ్యోతిరావుపూలే భారతదేశంలో అనేక ఉద్యమాలద్వారా సామాజిక సంస్కర్తగా పేరుగాంచారని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. శుక్రవారం రవాణా కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఎంవిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ పూలే సత్యశోధక్‌సమాజ్ ద్వారా అనేక సంస్కరణ ఉద్యమాలకు నాంది పలికారన్నారు. బాలిక విద్యను, వితంతు విద్యను ఆయన ప్రోత్సహించారని, బలహీనవర్గాలకు, మహిళలకు ఆత్మగౌరవం పెంచారని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన 12సంవత్సరాల వయసులో 9సంవత్సరాల సావిత్రీబాయిపూలేను వివాహమాడారన్నారు. ఆమె ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలుగా, మార్గదర్శిగా రాణించారని ఎంవిఐతెలిపారు. కుల,మత వివక్షలేని సమాజం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని రాములు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనాల యజమానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు నెలాఖరులోగా చెల్లిస్తే..
# 50శాతం వడ్డీరాయితీ : కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ ఇంటి, ఖాళీస్థలాల పన్ను బకాయిలను ఈనెలాఖరులోగా చెల్లిస్తే 50శాతం వడ్డీరాయితీ ఉంటుందని మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. రాయితీ గత నెలాఖరువరకు ఉండగా ప్రభుత్వం ఏప్రెల్ 30వ తేదీ వరకు పెంచిందని ఆయన పేర్కొన్నారు. 2024-25 సంవత్సరం వరకు ఇంటి, స్థలాల పన్నుల బకాయిలు పూర్తిగా చెల్లిస్తే నియమించబడిన వడ్డీలో 50శాతం రాయితీ ఉంటుందని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గంగాప్రసాద్ కోరారు.

## రక్తదానం నేరుగా ప్రాణదానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రక్తదానం నేరుగా ప్రాణదానమేనని, అవకాశం ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరెంటెంట్ డాక్టర్ శేషారత్నం పేర్కొన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం హాస్పిటల్‌లో రక్తదానశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఈ హాస్పిటల్‌కు బ్లడ్‌బ్యాంక్ అనుమతి లబించాక తొలి రక్తదానశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా 30మంది 30యూనిట్ల రక్తదానం చేయడం సంతోషదాయకమని, కర్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్‌ఎంవో డాక్టర్ ఉషాసుందరి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ మృతిచెంది ఏడాదిన్నర పూర్తి
# ఎన్నికల ఊసే నాస్తి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మృతిచెంది ఏడాదిన్నర పూర్తికాగా ప్రభుత్వం ఉప ఎన్నిక నిర్వహించే యోచనే చేయడంలేదు. సాధారణంగా ఒక కౌన్సిలర్ మృతిచెందితో ఆరునెలలనుండి ఏడాదిలోగా ఉప ఎన్నిక నిర్వహిస్తారన్న ప్రచారం ఉంది. కాగా 2023 సెప్టెంబర్‌లో 12వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి (వైసిపి) అనారోగ్యంతో మృతిచెందారు. ఈవార్డుకు ఇప్పటివరకు ఎన్నిక నిర్వహించాలన్న యోచనే కానరావడం లేదు. ఈవార్డులో ఉప ఎన్నిక జరపాలని కొందరు ఐదారు నెలల క్రితం మున్సిపల్ కమీషనర్‌కు ఒక వినతిపత్రం కూడా సమర్పించారు. ఆయన ఈ విన్నపాన్ని ఉన్నతాధికారులకు పంపామని తెలిపారు. కానీ ఇంకా ఉప ఎన్నిక నిర్వహించే పరిస్థితే కానరావడం లేదు. మరి ప్రభుత్వం ఎన్నినెలలకు ఉప ఎన్నిక జరుపనుందో చూడాల్సి ఉంది. యుగలక్ష్మి వైసిపి అభ్యర్థిగా అప్పట్లో తెలుగుదేశం అభ్యర్థి గౌరిపర్తి నాగభూషణమ్మపై పోటీచేసి విజయం సాధించారు.

## ఘనంగా జనసేన నేత జన్మదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో శుక్రవారం జనసేన సీనియర్ నాయకుడు జమ్మల పెంచల ప్రసాద్(జెపి) జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోకవర్గంలోని పలు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య ప్రసాద్ జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను శ్రీధర్, జనసేన నాయకురాలు శిరీష తదితరులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిండునూరేళ్ళపాటు ఆయన సుఖసంతోషాలతో విలసిల్లాలని, ఆనందోత్సాహాలతో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, రాజకీయపురోభివృద్ధి పొందాలని వారంతా ఆకాంక్షిస్తూ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళి : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సామాజిక సంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి శుక్రవారం వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి, మహిళా విద్యావ్యాప్తికి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వంతో అన్ని హక్కులు పొందుతూ సమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అదే స్ఫూర్తితో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలను వారందరినీ ముందుకు తీసుకురావాలని ఆలోచనతో అనేక సంక్షేమ ఫలాలు అందించిన విషయం మనందరికీ తెలిసిందేన న్నారు. ఇదే వరవడితో భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా మరింత మెరుగ్గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

## జనసేన సర్వేపల్లి ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జనసేన మండల ఇంచార్జ్ దాసినేటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన సర్వేపల్లి ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పాత్ర కీలకం కానుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన ముందుంటుంద న్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడకు జనసైనికులు వెళ్ళి పరిష్కారం కోసం పనిచేయడం జరుగుతోందన్నారు. 2024 శాసనసభ ఎన్నికల్లో నూరుశాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి జనసేన చరిత్ర సృష్టించిందన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రజలు జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని అన్నారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సార్థ్యంలో కూటమి నేతృత్వంలో సర్వేపల్లి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ జనసైనికులు, వీరమహిళలతో కలిసి జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు పి.విష్ణువర్ధన్, జనసైనికులు పాల్గొన్నారు.

# కమనీయంగా కల్యాణోత్సవం.. నేత్రపర్వంగా రథోత్సవం

## శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవం ముగింపు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండెమడగల గ్రామంలో శుక్రవారం శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది నేత్రపర్వంగా రథోత్సవం జరిపించారు. ముందుగా ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ అర్చకులు సుధాకర్ ఆధ్వర్యంలో స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సర్వభూషణ అలంకృతులను గావించి కల్యాణవేదికపై అధిష్టింపజేశారు. శాస్త్ర విధిన కళ్యాణ తంతును నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన జీలకర్ర బెల్లం ఘట్టాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించి మంగళసూత్రధారణకు భక్తులను సమాయత్తం చేశారు. భక్తుల ఆనంద కేరింతల మధ్య మంగళసూత్ర ధారణ జరిగింది. ముత్యాల తలంబ్రాలను అర్చకులుపోశారు భక్తులు సీతారామ కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**నేత్రపర్వంగా రథోత్సవం :** సీతారాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం స్వామివారి రథాన్ని సర్వహంగులతో సిద్ధం చేశారు. సీతారాములను రథంపై అధిష్టించి భక్తులకు తమ కరుణాకటాక్షములు ప్రసరించే విధంగా రథంపై ఉంచారు. రథాన్ని లాగేందుకు యువకులు పోటీపడ్డారు జై శ్రీరామ్



జై శ్రీరామ్ అంటూ రథాన్ని ముందుకు లాగుతున్నారు శ్రీరామ భక్తితో రథం సునాయాసంగా ముందుకు సాగింది భక్తులు స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం చెల్లించి తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అంకనపల్లె ఓబుల్‌రెడ్డి ఇతర గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిగిరి సీఐ పివెంకట్ నారాయణ కలిగిరి ఏఎస్ఐ శ్రీనివాసులు, వింజమూరు ఎస్ఐ వీర ప్రతాప్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి వారికి క్షీరాభిషేకం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని ఎర్రవల్లి పాలెం నందు వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయ సమీపంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారికి శుక్రవారం 41 రోజుల ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాలాభిషేకం నిర్వహించారు. జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని సుజాత కుమారుడు కృష్ణ కిరణ్ రెడ్డి ధర్మపత్ని వసంత మనుమళ్లు భవిష్ కృష్ణారెడ్డి కృషిత్ కృష్ణారెడ్డి రెడ్డి ఉభయకర్తలుగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు. స్వామివారికి పాలాభిషేకంతో పాటు సుగంధ ద్రవ్యాలు తదితరాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి అభిషేక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో ఒక హాజరై కార్యక్రమాన్ని కనులారా తిలకించి స్వామి వారి కరుణాకటాక్షములకు పాత్రులు అయ్యారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

# అయ్యప్పస్వామికి విశేష అభిషేకాలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానం నందు శుక్రవారం ఉదయం శ్రీ అయ్యప్ప స్వామివారి జన్మ నక్షత్రం ఫల్గుణి ఉత్తర నక్షత్రం (జన్మదినం) సందర్భంగా అయ్యప్పస్వామికి అభిషేకాలు, విశేషాలంకారం, పూజలు ఘనంగా జరిగినవి. ఫల్గుణిఉత్తర నక్షత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థానంలో చేసి ఉన్న శ్రీ గురువాయూర్ మహా విష్ణు దేవస్థానం నందు శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి విశేష అభిషేకములు, అలంకారం, పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు శ్రీ అయ్యప్ప స్వామివారి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పూజలలో తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీ చెన్నకేశవుడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజ మూర్‌లోని ఎర్రబల్లి పాలెం నందు వెలసివున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగారు. పాతూరు భక్తులు ఉదయ కర్తలుగా స్వామి వారి పూజా కార్యక్రమాలు కుసంబంధించిన సామాగ్రినీ భజంత్రీలు మంగళ వాయి ద్యాల మధ్య శ్రీ చెన్నకేశవ జైచెన్నకేశవ నామాలతో ఆలయానికి చేరుకున్నారు. ఉభయ దాతలు తెచ్చిన పూజా సామగ్రితో స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తులను సర్వాంగసుందరంగా అలంకరించారు. స్వామివారిని సుగంధ పరిమళ పుష్పాలతో పుష్పమాలలతో అలంకరించి హనుమంతుని వాహనంపై ఉంచారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఊరేగింపు వేదిక పై అధిష్టింపజేసి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఏర్పాటుచేసిన చలువ పందిళ్లలో స్వామి వారు సేదతీరుతూ భక్తులను కటాక్షించారు. కాయ కర్పూరం నైవేద్యాన్ని స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్‌రెడ్డి లుపర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# అకాల వర్షంతో అన్నదాతకు నష్టం

- ధాన్యం తడిసిపోయి.. ఆందోళనలో రైతులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి వెంకటాచలం మండలంలోని ఇస్కపాళెం, ఈదగాలి, తాటిపర్తిపాళెం, పూడిపర్తి గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కళ్లాల్లో ఆరబెట్టిన సుమారు 10వేల పుట్ల ధాన్యం వానకు తడిసి నష్టపోయింది. ఈ ప్రమాదాన్ని పరిశీలించేందుకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నేడు ఈ ప్రాంతాలకు చేరుకుని రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఆయన, “రైతులు ఈ విపత్తును ధైర్యంగా ఎదుర్కోవాలి. తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తాం” అని హామీ ఇచ్చారు. ధాన్యం తడవడం వల్ల రంగుమారి ధర తక్కువగా రావచ్చన్న ఆందోళన రైతుల్లో ఉంది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టడానికి ఖర్చులు రెట్టింపవుతున్నాయని వారు వాపోతున్నారు. ఎమ్మెల్యే వెంట ఉన్న అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పరిస్థితిని అధ్యయనం చేసి నివేదిక సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని సోమిరెడ్డి పేర్కొన్నారు.